# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.31-07-2006 సోమవారము ఉదయం: 10.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 22-07-2006. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

**1/152-** ది.26-06-2006 సోమవారము ఉదయం గం.10.30 ని॥లకు మరియు ది.05-07-2006 బుధవారము ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానములను మరియు ది.26-06-2006 సోమవారము మధ్యాహ్నము గం.2.00 లకు, 05-07-2006 బుధవారము మధ్యాహ్నము 2.00 గంటలకు, ది.06-07-2006 గురువారము మధ్యాహ్నము గం.2.00లకు మరియు ది.07-07-2006 శుక్రవారము మధ్యాహ్నము గం.3.00 లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/153-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/154- విజయవాడ నగరములోని స్లమ్ ఏరియాలలోని పేద ప్రజలకు ప్రాథమిక సౌకర్యములు [Basic Services for the Urban Poor (BSUP)] JNNURM నిధుల ద్వారా చేపట్టుటకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయవలసియున్నది. ఈ సౌకర్యములు ఏర్పాటు చేయుటకు ఈ దిగువ స్లమ్ ఏరియాలు గుర్తించడమైనది.

సర్కిల్-1 ఏరియా:

1. ఊర్మిళా సుబ్బారావు నగర్
2. నులకపేట
3. కనకదుర్గా రెడ్డి కాలనీ
4. భగత్‌సింగ్ నగర్
5. బ్రహ్మయ్య కాలనీ
6. ప్రజాశక్తి నగర్
7. ఏకలవ్య కాలనీ
8. కరకట్ట ఏరియా
9. ప్రియదర్శిని కాలనీ
10. మల్లిఖార్జున పేట
11. లంబాడీ పేట మరియు భీమనవారి పేట
12. టేనరుపేట కొండ
13. టన్నెల్ ఉత్తరము మరియు దక్షిణము కొండ
14. నాలుగు స్థంబాల సెంటరు
15. ఫ్రైజరుపేట
16. అంబేద్కర్ నగం
17. గొల్లపాలెం గట్టు

సర్కిల్-2 ఏరియా :

18. న్యూ ఆర్.ఆర్.పేట
19. పాత ఆర్.ఆర్.పేట
20. వాంబే కాలనీ
21. భాను నగర్
22. దుర్గాపురం
23. గులాబీతోట
24. N.S.C.బోసు నగర్
25. కుందావారి కండ్రిక
26. సింగ్‌నగర్
27. శాంతి నగర్
28. న్యూ ఆర్.ఆర్.పేట
29. పాత ఆర్.ఆర్.పేట
30. వాంబే కాలనీ
31. భాను నగర్

సర్కిల్-3 ఏరియా :

32. క్రీస్తురాజపురం కొండ ప్రాంతం
33. అరుల్ నగర్ కొండ ప్రాంతం
34. మొగల్రాజపురం కొండ ప్రాంతం
35. బెత్లహం నగర్
36. విజయ నగర్ కాలనీ
37. గంగిరెడ్డుల దిబ్బ
38. దర్శిపేట - 1 మరియు 2
39. రామలింగేశ్వర నగర్ మరియు ఈనాడు కాలనీ
40. కామినేని నగర్
41. బ్రమరాంభపురం
42. రాణిగారితోట
43. గిరిపురం
44. నెహ్రూ నగర్
45. అంబేద్కర్ నగర్

స్లమ్ ఏరియాలోని రోడ్లు, డ్రయిన్స్, సీవర్ లైన్లు, మంచినీటి సరఫరా మరియు వీధి దీపముల ఏర్పాటుకు కావలసిన DPRలు తయారు చేయుటకు కన్సల్‌టెన్సీని నియమించవలసియున్నది. M/s.National Consultancy for Planning and Engineering, Hyderabad వారు అంచనాల విలువ పై 1.45 శాతమునకు DPRలు తయారు చేసి ఇచ్చుటకు వారి లేఖ తేది.12-7-2006లో సమ్మతి తెలియపరచినారు. ఈ DPRలు తయారు చేయుటలో వారికి మంచి అనుభవము కలదు.

కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ (CDMA), ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారి లేఖ నెం.21036/2004/N3, తేది.5-3-2005 నందు పైన పేర్కొనబడిన కన్సల్‌టెంట్ వారికి APURMS Project లో సబ్ ప్రాజెక్టులు తయారుచేయుటకు అంచనాల విలువ పై 1.60 శాతము ఇచ్చుటకు అనుమతి ఇచ్చియున్నారు. మరియు హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషను వారు JNNURM పథకం క్రింద BSUP DPRలు తయారు చేయుటకు అంచనాల విలువ పై 1.45 శాతము ఇచ్చుటకు అనుమతి ఇచ్చియున్నారు.

విజయవాడ నగరమునకు అత్యవసరముగా స్లమ్ ఏరియాలలోని పేద ప్రజలకు ప్రాథమిక సౌకర్యములు (BSUP) ఏర్పాటు చేయుటకు DPRలు తయారు చేయవలసియున్నందున M/s.National Consultancy for Planning and Engineering, Hyderabad వారిని లేఖ నెం.11318/2006, తేది.14-7-2006లో DPRలు అంచనాల విలువ పై 1.45 శాతమునకు తయారు చేయవలసినదిగా కోరడమైనది. ఈ విషయము కౌన్సిలు వారి సమాచారము కొరకు ముందుంచడమైనది. (C.E.-11318/2006).

**4/155** - కౌన్సిల్ తీర్మానము నెం.**392**, తేది: **23-11-2005** నందు నగరంలో పేద ప్రజల అవసరాల దృష్ట్యా **10,000** మందికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

ఈ విషయమును కల్లెక్టరు, కృష్ణా వారికి లేఖ నెం.యు**4-392/2005**, తేది: **9-12-2005** ద్వారా పంపడమైనది.

ఈ విషయముపై పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి మెమో నెం.**5329**/ఆర్.డి.-II / A2 / 06-1, dt.11-4-2006 ప్రకారము, డి.ఆర్.డి.ఏ., ప్రాజెక్టు అధికారి వారి లేఖ నెం.బి**7/77/05**, తేది: **29-5-06** ద్వారా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు కోరిన విధముగా అదనపు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయుట వీలుకాదని, అదనపు వృద్ధాప్య పింఛన్లు అన్ని 'ఇందిరమ్మ' పథకము ద్వారా మాత్రమే మంజూరు చేయబడునని తెలియజేసినారు. (పైన తెల్పిన లేఖలు పరిశీలనార్థము ఉంచడమైనది).

కావున పై విషయమును కౌన్సిల్ వారి దృష్టికి తీసుకొని రావడమైనది.
(ఆర్.సి.యు**4-34912/2006**).

5/156- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.108, ది.3-5-2006 నందు సూచించినట్లు పెన్షనర్లకు ది.1-7-98 నుండి 1-4-99 మరియు 1-7-2003 నుండి 1-4-2005 మధ్య కాలములలో పదవీ విరమణ చేసిన వారికి కమ్యుటేషన్ పెన్షను డిఫరెన్సు 33.33% నుండి 40%నకు పెంచుతూ, ఎరియర్స్ ది.1-7-98 నుండి 1-4-99 మధ్య పదవీ విరమణ చేసిన వారికి ది.1-8-2006లో చెల్లించవలసి నదిగాను మరియు ది.1-7-2003 నుండి 1-4-2005 మధ్య పదవీ విరమణ చేసిన వారికి 2 వాయిదాలలో అనగా మొదటి వాయిదా 1-8-2007, 2వ వాయిదా 1-1-2008లో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు ఉత్తర్వులు నెం.108, ది.3-5-2006ను విజయవాడ నగరపాలక సంస్థలో ది.1-7-98 నుండి 1-4-99 మరియు 1-7-2003 నుండి 1-4-2005 మధ్య కాలములో పదవీ విరమణ చేసిన ఉద్యోగస్థులు మరియు పింఛన్ పొందుచున్న పింఛన్‌దార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ఆమోదమునకు పంపడమైనది. (ఆర్.సి.సి11-38824/2006).

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

6/157- ఆస్థి పన్ను (ఇంటి పన్ను) పేరు మార్పిడి చేయుటకు 5 లక్షల రూపాయల లోపు ఆస్థిపై వంద రూపాయలు మాత్రమే వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది. (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.119, తేది: 6-07-2006 నందు వాయిదా వేయడమైనది)

శ్రీ సంపర రామ మోహన రావు, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన :-

7/158- విజయవాడ నగరం శర వేగముగా అభివృద్ధి చెందుతున్నది. నగర చుట్టు ప్రక్కల ప్రాంతములో ఉన్న చిన్న గ్రామముల నుండి అనేక మంది పేద, మధ్య తరగతి ప్రజానీకము ప్రతినిత్యం నగరంలోనికి వచ్చి వారి వారి ఉద్యోగాలను పూర్తి చేసుకొని మరల వారి గ్రామాలకు తిరిగి వెళ్తున్నారు. ముఖ్యంగా ''గుంటూరు జిల్లాలో ఉన్న తాడేపల్లి మండలంలో ఉన్న అనేక గ్రామ ప్రజలు, మంగళగిరి రూరల్ ప్రాంతవాసులు అనేక మంది ''ప్రకాశం బ్యారేజ్'' మీదుగా నగరంలో వారి వారి పనులు చూసుకొనుటకు ప్రయాణం సాగిస్తున్నారు. అదే విధంగా ఒన్-టౌన్, గట్టు వెనుక, భవానీపురం ప్రాంతవాసులు గుంటూరు జిల్లాతో అనేక రకాలుగా సత్సంబంధాలు కల్గి ఉన్నారు. వీరు కూడా ''ప్రకాశం బ్యారేజ్'' గుండా రాకపోకలు సాగిస్తున్నారు. షుమారు 50 సంవత్సరాల క్రితం రైతులకు నీటి సరఫరాకు ఉపయోగపడే ''రిజర్వాయర్''గా మరియు వాహనాలకు ఉపయోగపడే ''వంతెన''గా థర్మల్ పవర్ ప్రాజెక్టుకు నీటి సరఫరా చేసే బహుళార్థక సాధక ప్రాజెక్టుగా ఉపయోగపడుతుంది. బ్యారేజి నిర్మితమై 50 సంవత్సరాల కాలంలో వాహనాల వాడకం విపరీతంగా పెరిగింది. బ్యారేజీపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతుంది. కావున భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ''ప్రకాశం బ్యారేజి క్రింది ప్రాంతంలో అనగా ''సీతమ్మ వారి పాదాలు'' సెంటర్ నుంచి ''సీతా నగరం'' వరకు వాహన రాకపోకల నిమిత్తం మరో బ్రిడ్జి నిర్మించవలెను. దీని వలన భవిష్యత్తు అవసరాల నిమిత్తం మరియు పెరుగుతున్న విజయవాడ నగరాభివృద్ధికి అనేక రకాలుగా ఈ బ్రిడ్జి తోడ్పడ గల దని, దానికి అవసరగు నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించి, నిర్మించవలసినదిగా కోరుతున్నాను.'' ఈ ప్రతిపాదనను ఈ కౌన్సిల్ ద్వారా ఆమోదించుచూ, సదరు ఆమోదమును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన శాఖలకు పంపగలరని ఆశిస్తున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

8/159- ది.10-06-2006న శ్రీనగర్ కాలనీ వాటర్ రిజర్వాయర్ ప్రారంభోత్సవ సభలో భవిష్యత్తులో యీ రిజర్వాయరులోని నీరు 44, 45, 46 డివిజన్‌లకు సరిపోవని 45వ డివిజన్ మధురానగర్‌లో మరొక రిజర్వాయరు నిర్మాణం చేస్తే బాగుంటుందని సి.పి.ఐ. ఫ్లోర్ లీడర్ గారు తమ ప్రసంగంలో చెప్పగా మన తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ మధురా నగర్‌లో రిజర్వాయరు నిర్మాణానికి ఎమ్.ఎల్.ఏ., నిధులు నుండి 20 లక్షలు రూపాయలు కేటాయించెదనని తెలియచేసినందున 45వ డివిజన్ ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ షుమారుగా 20 వేల మంది జనాభా గల 45వ డివిజన్ మధురానగర్ ప్రాంతపు ప్రజలకు 24 గంటలు మంచినీరు సరఫరా చేయుటకు సరిపడా కెపాసిటీ కలిగిన వాటర్ రిజర్వాయరు నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

9/160– వార్షాకాలం వచ్చినందున ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా కార్పొరేషన్ పరిధిలో జఠిలమైన పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగాను, అదే విధంగా 45వ డివిజన్ మధురా నగర్‌లోను మరియు మురికివాడలు సమస్యాత్మక డివిజన్‌లలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించవలసినదిగాను, చెత్త కుప్పలను ప్రతి రోజు రెండు పూటలు తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

10/161– కార్పొరేషన్ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. వర్షంవస్తే చాలు నగరంలోని పలు పాఠశాలలలో వర్షపు నీరు వచ్చి చేరుతుంది. సమస్యాత్మకముగా ఉన్న స్కూళ్ళకు మరమ్మత్తులు చెయ్యవలసినదిగాను మరుగుదొడ్లు మరియు మంచినీటి సౌకర్యం కల్పనపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ సంపర రామ మోహన రావు, కో–ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన :–</u>

11/162–నగరంలో వివిధ వార్డులలో ఇవ్వబడుచున్న వృద్ధాప్య పింఛనులు, కొంత మంది లబ్ధిదారులు చనిపోవడం వలన మరియు కొంత మంది లబ్ధిదారులు ఆరోగ్యము సరిగా లేకపోవడం వలన, మరియు నగరంలో ఆ సమయంలో లేకపోవడం వలన పింఛన్ తీసుకొనలేకపోవుచున్నారు. ఆ విధంగా పింఛన్ పంపిణీ సమయంలో ఎంత మంది లబ్ధిదారులు తీసుకొనుటలేదో ప్రతినెలా ఆ వార్డుకు సంబంధించిన లిస్టు తయారుచేసి, సంబంధిత కార్పొరేటర్‌కు తెలియపరుస్తూ, మరియు అదే లిస్టు ఆ ప్రాంత వాసులకు అందరికి తెలియజేయుటకుగాను, ఆ లిస్టు కాపీని పించన్ పంపిణీ ప్రదేశము నందు నోటీసు బోర్డు నందు ఉంచవలసినదిగా కోరుచున్నాను. దాని వలన అవినీతికి ఆస్కారము ఉండదు. పొరపాటున ఎవ్వరైనా లబ్ధిదారులు పింఛన్ తీసుకొనకపోయినా తెలియపరిచిన వారమగుదుము. కావున పింఛన్ తీసుకొనని లబ్ధిదారుల లిస్టు సంబంధిత కార్పొరేటర్‌కు మరియు పంపిణీ ప్రదేశములో కూడా ప్రదర్శించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–</u>

12/163– విజయవాడ నగరములో ఉన్న అన్ని డివిజన్లలలోను వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్‌లను ఒక సక్రమ పద్ధతిలో అనగా ఏ డివిజన్‌కు సంబంధించిన పింఛన్‌లు ఆ డివిజన్‌లో లిస్టులోనే ఉండే విధముగా అధికారులను ఆదేశించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు ఈ సమస్య మరలా ఏ డివిజన్‌కి వచ్చినా సంబంధిత వారిపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా కూడా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

13/164–విజయవాడ నగరపాలక సంస్థచే ఇవ్వబడుచున్న వృద్ధుల పెంఛన్లు కొత్తగా ఇచ్చే వారికి విజయవాడ మొత్తాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఇవ్వడం వలన అసలైన లబ్ధిదారులు 80 మరియు 90 సంవత్సరాలు ఉండి నడువలేని, మంచంమీద ఉన్న నిరుపేదలైన వృద్ధులకు సైతం పెంఛన్లు రాక చనిపోయిన సందర్భములు అనేకం ఉన్నవి. కానీ ప్రతి డివిజన్‌లొ ఉన్న పూటకు అన్నానికి నోచుకోని వృద్ధులను గుర్తించి వెంటనే పింఛన్లు మంజూరు చేసే విధంగా సంబంధిత శాఖల వారికి ఆదేశాలు పంపవలసినదిగా ప్రతిపాదన.

14/165– విజయవాడ నగరపాలక సంస్థచే టెండర్లను పిలిచే ఇంజనీరింగ్ పనులకు చిన్న చిన్న పనులు అంటే రూ.2,00,000/–లు లోపు పనులను డ్వాక్రా గ్రూపు మహిళలకు నామినేషన్ మీద ఇచ్చే విధముగా ఉన్నట్లయితే ఈ రోజుల్లో మహిళలు విమానాలు నడిపే స్థితిలో ఉన్నందున చిన్న చిన్న కాంట్రాక్టు చేయడం పెద్ద కష్టం కాదు కాబట్టి రూ.2,00,000/–ల లోపు వర్కులను ప్రతి డివిజన్‌లో డ్వాక్రా మహిళలకు కేటాయించవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

15/166– రూ.300/–లలోపు ఆస్తి పన్ను (6 నెలలకు) ఉన్నవారందరికీ రూ.1200/–ల మంచినీటి కుళాయి కనెక్షన్ యిస్తున్నందున మంచినీటి ట్యాపు నెలచార్జీ సగం అనగా రూ.40/–లు మాత్రమే వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

16/167- నగరంలోని నోటిఫైకాని మురికివాడలను సర్వేచేసి నోటిఫై చేయుటకు, తద్వారా ఆయా మురికివాడల అభివృద్ధికి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/168- నగరములోని దోమలను అరికట్టుటకు లార్వా దశలోను మరియు దోమలుగా వృద్ధి చెందిన వాటిని నిర్మూలించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

18/169- పాయకాపురం ఏరియాలోని దెబ్బతిన్న బుడమేరు కరకట్టలను బలోపేతం చేయుటకు మరియు తక్షణమే రిపేర్లు చేయుటకు నగరపాలక సంస్థ తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/170- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము తీర్మానము నెం.2/203 (తేది: 14-03-2006) అనుగుణంగా వివిధ కంపెనీల వారు వేసిన మరియు వేయు కేబుల్స్ రోడ్లు పునరుద్ధరణ రుసుము మరియు రోడ్డు వాడుక రుసుము సర్వీస్ ఛార్జీలు వసూలు చేయుటకు తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

20/171- రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రజా ప్రతినిధులకు విస్తృతమైన అధికారాలు కల్పించే ''మేయర్-ఇన్-కౌన్సిల్'' విధానాన్ని అమలుచేసే విధముగా చట్టములో తగు మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

21/172- పెరుగుతున్న విజయవాడ నగర పరిస్థితులను, గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని శాటిలైట్ టౌన్ షిప్పులు, డంపింగ్ యార్డులు, కార్పొరేషన్ కార్యాలయాల నిమిత్తం విజయవాడ చుట్టు ప్రక్కల కనీసం 1000 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/173- విజయవాడ నగరములో రోజు రోజుకూ పెరిగిపోతున్న అక్రమ కట్టడాలను అరికట్టేందుకు, ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/174- రానున్న వర్షా కాల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అతిసార, డైయేరియావంటి అంటు వ్యాధులు ప్రబలకుండా కార్పొరేషన్ వైపు నుంచి తగు చర్యలు తీసుకొనేందుకు, అలాగే ''పరిశుభ్రత''లకు సంబంధించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొనేందుకు ప్రచార కార్యక్రమం నిర్వహించేందుకు తగు చర్యలు గైకొనాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

24/175- 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం ఫ్లై-ఓవర్ బ్రిడ్జి క్రింద గదులను నిర్మించి, ఆ గదులలో శానిటరీ కార్యాలయం మరియూ జనన మరణ నమోదు కార్యాలయాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

25/176- రజతోత్సవ 'లోగో' ఎంపికకు మన కమీషనర్ గారు ప్రజాభిప్రాయం సేకరించి, ఒక నూతన వరవడిని ఏర్పర్చినందుకు అభినందిస్తున్నాను. అదే విధంగా, ప్రజలను వేధిస్తున్న దిగువ హంశాలపై గూడ ప్రజాభిప్రాయాన్ని సేకరించి, వాని ప్రకారం వ్యవహరించటం సక్రమంగా వుంటుంది.

1. మంచి నీళ్ల కుళాయిలకు మీటర్ల ఏర్పాటు అవసరమా? కాదా?
2. చెత్తను ఎత్తుటకు ప్రతి యింటి నుండి కొంత రుసుం వసూలు చేయటం అనుకూలమా - వ్యతిరేకమా.
3. మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పథకం వగైరా మౌలిక సర్వీసులను ప్రైయివేటీకరించటం సరైందా? కాదా?

**4**. పార్కులు, కళ్యాణ మండపాలను ప్రైయివేటు వ్యక్తులకు, సంస్థలకు అప్పగించటం మంచిదా? కాదా?
**5**. నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచటానికి ప్రతి సంవత్సరం ఆస్థి పన్నులను **10%** పెంచాలి.
**6**. యితర రకాలైన యూజర్ ఛార్జీల విధింపు : వసూలు.

ఇందుకుగాను, తగు ప్రచారంచేసి, అన్ని డివిజన్లలోను బ్యాలెట్ బాక్సులు పెట్టి, పత్రాలను (బ్యాలెట్స్‌ను) ముద్రించి, నిర్వహణ అధికారులను నియమించి, తద్వారా సక్రమ ప్రజాభిప్రాయానికి అవకాశం కల్గించాలని, అది ఏదైనా ఆదివారం ఉదయం **8** గంటలు నుండి మధ్యాహ్నం **1** గంట వరకు నిర్వహించాలని ప్రతిపాదన.

**26/177–** నగరపాలక సంస్థ వివిధ పనులకు టెండర్లు తదితర వ్యాపార ప్రకటనలను ముఖ్యంగా రెండు లేదా మూడు తెలుగు పత్రికలకే పరిమితం అయినాయి. ఇది సరైన విధానం కాదు. వివిధ పత్రికలు – సర్క్యులేషన్‌తో నిమిత్తం లేకుండా, ప్రజలు అందిస్తున్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నగరంలో ప్రచురించబడుచున్న అన్ని తెలుగు దిన పత్రికలకు – రొటేషన్ పద్ధతిలో ప్రకటనలు యివ్వాలని ప్రతిపాదన (గత సంవత్సరాలలో యీ పద్ధతి నగరపాలక సంస్థలో అమలు జరిగింది).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**27/178-** మంచినీటి కుళాయిలు మంజూరు చేయు సందర్భములో దరఖాస్తుదారులతో కుదుర్చుకొను అగ్రిమెంట్‌లో లోపాలున్నందున మంచినీటి ప్రెషర్, సరఫరా విషయాలలో ప్రజలకు నగరపాలక సంస్థ జవాబుదారీగా ఉండే రీతిలో తగు మార్పులు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**28/179-** రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థకు రావలసిన గ్రాంట్ల బకాయిలు వెంటనే చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని మరోసారి కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**29/180-** 59వ డివిజన్‌లోని కుందావారి కండ్రిక గ్రామములోని రీడింగ్ రూముకి కరెంటులేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే రీడింగ్ రూమ్‌కి కరెంటు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి. గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**30/181-** 18వ డివిజన్‌లోని నెహ్రూ నగర్, డొక్కా జక్రయ్య వీధిలో డొక్కా జక్రయ్య ఇంటి నుండి డోర్ నెం.36-9/1-6/2 నుండి డోర్ నెం.36-7-14 వరకు గల వీధిలోని ప్రజలకు మంచి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుచున్నారు. కావున ఆ వీధిలోని ప్రజలకు మంచినీటి పైప్ లైన్ వేసి వారికి త్రాగు నీటి సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**31/182-** 18వ డివిజన్‌లోని నెహ్రూ నగర్, ఉడ్‌పేట బి.యస్.జయరాజు వీధి, కాల్లూరి ధారాసింగ్ ఇంటి వద్ద నుండి డోర్ నెం.36-8-44/54 నుండి డోర్ నెం.36-8-73 వరకు మంచినీటి పైప్ లైన్ సౌకర్యములేనందున ఆ వీధిలోని ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కావున ఆ వీధిలో 4 అంగుళాల మంచినీటి పైప్‌లైన్ వేసి ప్రజలకు ఇబ్బందుల నుండి కాపాడవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**32/183-** నగరపాలక సంస్థ ఆధీనములో వున్న ఖాళీ స్థలాలను అమ్మివేసి ఎటువంటి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలన్న కౌన్సిల్ అనుమతికి లోబడి నిర్ణయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**33/184-** 12వ డివిజన్‌లో గల జి.డి.ఇ.టి., మున్సిపల్ హైస్కూల్ మరియు ఎలిమెంటరీ స్కూల్ ఒకే ప్రాంగణంలో ఉన్నవి. రెండు స్కూల్‌ల విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 1200 మంది కలరు. ఆ స్కూల్ నందు తరగతి గదులు చాలా తక్కువ ఉన్నవి. కాబట్టి ఆ స్కూల్‌కి సరిపడు గదులు, ఉపాధ్యాయులకు స్టాఫ్ రూమ్ మరియు లైబ్రరీ, లేబరేటరీ కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**34/185-** 12వ డివిజన్‌లో గల అప్పర్ ప్రైమరీ మున్సిపల్ స్కూలును మూడు సంవత్సరముల క్రితము హైస్కూల్‌గా అప్-గ్రేడ్ చేశారు. ప్రైమరీ స్కూల్‌గా ఉన్నప్పుడు ఉన్న గదులలోనే హైస్కూలుగా మార్చినప్పుడు కూడా ఆ గదులనే వాడుచున్నారు. విద్యార్థుల యొక్క సంఖ్య పెరుగుట వలన విద్యార్థులకు తీవ్ర అసౌకర్యముగా ఉన్నందున కొత్త గదులను నిర్మించవలసినదిగా మరియు మధ్యాహ్న భోజన పథకమునకు వంటలను తయారుచేయుటకు ప్రత్యేకముగా వంట గదిని నిర్మించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ రామాయణపు శ్రీనివాస రావు, 11వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**35/186-** ప్రతి డివిజన్‌లో వృద్ధాప్య, వికలాంగుల మరియు వితంతువుల పెన్షన్లు ప్రతి నెలా ఇచ్చునప్పుడు ప్రతి రెవిన్యూ సెంటర్ లేక ప్రతి కమ్యూనిటీ హాలు నందు ఇచ్చు తేది నుండి వారం రోజులు ప్రతి రోజు పై ప్రకారం పైన పేర్కొనబడిన సెంటర్ నందు ఇవ్వవలయును. ఒక్క రోజే అవుట వలన సమాచారము తెలియక వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువులు అనేక ఇబ్బందులు పడుచున్నారు. కాబట్టి తప్పనిసరిగా పైన పేర్కొనిన విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**36/187-** విజయవాడ నగరం నందు వున్న కొండ ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ప్రజానీకంకు మంచినీరు అందించే రిజర్వాయరులకు పంపింగ్ చేసే బూష్టర్స్ నందు కరెంటు సరఫరాలో అంతరాయం వలన మంచినీటి సరఫరా అందకపోవడం వలన కొండ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందువలన మంచినీటి సరఫరాలో అంతరాయాన్ని నివారించేందుకు ప్రతి పంపింగ్ బూస్టర్స్ వద్ద జనరేటర్స్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**37/188-** విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఎన్.యం.ఆర్. కార్మికుల వేతనాలు ప్రతి సంవత్సరం బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ వారిచే జారీచేయబడిన 'కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్' ప్రకారము సవరించి అమలు జరుపుతున్నారు. అదే విధముగా 2006-2007 సంవత్సరమునకు బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ వారిచే జారీచేయబడిన యస్.యస్.ఆర్. రేట్లు ది.01-06-2006 నుండి ఎన్.యం.ఆర్. కార్మికులకు అమలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**38/189-** ఎన్.యు.ఆర్.యం. పథకం క్రింద మురికివాడల్ని అభివృద్ధిపర్చేందుకు తీసుకొంటున్న చర్యల్లో భాగంగా నోటిఫైడ్ స్లమ్స్‌గా వున్న కృష్ణలంకలోని రణదీవె నగర్, హరనాధపురం, తారకరామా నగర్‌లను కూడా ఆ ప్రాంతాలతోపాటు చేర్చి అభివృద్ధిపర్చేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**39/190-** ప్రస్తుత వర్షా కాల సీజన్‌ను పరిగణనలోకి తీసుకొని మలేరియా, ఫైలేరియా, చికున్ గున్యా లాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ (లీకో), హ్యాండ్ ఫ్యాగింగ్ మరియు పైరాత్రిన్, మలాధియాన్ స్ప్రేయింగ్ చేయుటకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**40/191-** వి.యం.ఆర్.ఆర్. యు.పి. స్కూల్‌ను అన్ని వసతులు వున్న రీత్యా గరల్స్ హైస్కూల్‌గా మార్పుచేసి అప్-గ్రేడ్ చేయుటకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**41/192-** నగరపాలక సంస్థలోని సెక్రటరీ సెల్ పని విధానాన్ని సమీక్షించి మెరుగుపర్చేందుకు, సక్రమంగా పని చేసేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

ది.31-07-2006 సోమవారము ఉదయము గం.10.30ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

**42/193-** విజయవాడ నగరములోని స్లమ్ ఏరియాలలోని పేద ప్రజలకు ప్రాథమిక సౌకర్యములు (Basic Services for the Urban Poor (BSUP) J.N.N.U.R.M. నిధుల ద్వారా చేపట్టుటకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయవలసియున్నది. ఈ సౌకర్యములు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన 3/154లో కొన్ని స్లమ్ ఏరియాలు గుర్తించడమైనది. ఆ స్లమ్ ఏరియాలకు అదనముగా ఈ దిగువ పేర్కొన్న మరికొన్ని స్లమ్ ఏరియాలు కూడా గుర్తించడమైనది.

సర్కిల్-1 ఏరియా :

1. సంజయ్ గాంధీ కాలనీ

సర్కిల్-2 ఏరియా :

2. అంబేద్కర్ కాలనీ
3. హరిజన కాలనీ.

సర్కిల్-3 ఏరియా :

4. జోసెఫ్ నగర్
5. షిరిడీ సాయి నగర్
6. సంగం రోడ్డు
7. ఏలూరు, రైవస్ కాలువల కట్టలు
8. బుడమేరు కట్ట
9. ఆటోనగర్ స్లమ్
10. విజయనగర్ కాలనీ
11. మౌర్య నగర్
12. కార్మిక నగర్
13. శ్రీనివాస నగర్
14. శాంతి నగర్
15. లంబాడీ పేట
16. సాలి పేట
17. ఉడ్‌పేట
18. బాడవ పేట
19. న్యూ గిరిపురం

ఈ స్లమ్ ఏరియాలలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు ప్రతిపాదన 3/154లో పేర్కొనబడిన కన్సల్‌టెంట్ ద్వారా తయారు చేయబడుననియు అదనముగా గుర్తించబడిన స్లమ్ ఏరియాలు కూడా (పైన చెప్పినవి) 3/154 ప్రతిపాదనలో సూచించిన విధముగా ఆమోదించవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.11318/2004).

43/194- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని ప్రాంతములకు వివిధ పథకముల ద్వారా భూగర్భ మురుగునీటి పారుదల సౌకర్యము ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతము మురుగునీటి పారుదల సౌకర్యము వున్న ప్రాంతాలలో, ఇంటి కనెక్షన్‌లకు ప్రతి క్లోజెట్‌కు నెలకు ఈ క్రింది తెలిపిన విధముగా ఛార్జీలు వసూలు చేయుట జరుగుచున్నది.

| వరుస సంఖ్య | కేటగిరి | సర్కిల్-2 ఏరియా | సర్కిల్-3 ఏరియా | | |
|---|---|---|---|---|---|
| | | పాత స్కీము | పాత స్కీము | మాచవరం మరియు మారుతీ నగర్ | పటమట |
| 1. | గృహములకు | రూ.10/- ప్రతి క్లోజట్ | రూ.10/- ప్రతి క్లోజట్ | రూ.25/- ప్రతి క్లోజట్ | రూ.30/- ప్రతి క్లోజట్ |

పాత స్కీములోని పైపు సైజులు మురుగునీటి పారుదలకు సరిపోనందున, తరచుగా మురుగునీటి పారుదలకు తీవ్ర ఆటంకములు కలుగుచున్నవి. ఈ పాత స్కీములోని పైపులను చాలా వరకు మార్చవలసి యున్నది. ఈ పైపులు మార్చుటకు చాలా ఖర్చు చేయవలసియున్నది. అదియునుగాక ఈ ఛార్జీలు వివిధ ప్రాంతములకు వివిధ రేట్లు కలిగియుండుటచే కొన్ని ప్రాంత ప్రజల నుండి అభ్యంతరములు వచ్చుచున్నవి. కనుక ఈ రేట్లను అన్ని ప్రాంతముల వారికి సమముగా వర్తింపచేయుటకు ఈ క్రింది తెలిపిన విధముగా రేటును సవరించుటకు కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది :

| వరుస సంఖ్య | కేటగిరి | ప్రతిపాదించిన రేటు |
|---|---|---|
| 1. | గృహములకు (అన్ని ప్రాంతముల వారికి) | రూ.20/-లు ప్రతి క్లోజట్‌కు |

విజయవాడ నగరపాలక సంస్థలోని అన్ని గృహములకు రేటును పై విధముగా సవరించుచూ మరియు 2006-2007 రెండవ అర్థ భాగము నుండి కొత్త రేటును అమలుపరుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది. (ఆర్.సి.ఇ9-3458/1997).

**44/195-** సుప్రీమ్ కోర్టు ఆదేశానుసారము విజయవాడ నగరపాలక సంస్థ, నగరములో ఉత్పత్తి అయ్యే చెత్తను జాగ్రత్తగా మూత వేసిన డంపర్ బిన్‌ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించవలసియున్నది. ప్రస్తుతం నగరములో రోజుకి **550** మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఈ చెత్తను డంపింగ్ ప్రదేశములకు తరలించవలసియున్నది. ప్రస్తుతం **15** నెంబర్ల డంపర్ ప్లేసర్‌ల ద్వారా **300** నెంబరుల డంపరు బిన్నుల ద్వారా నగరములో కొద్ది ప్రదేశములోని చెత్తను తరలించుట జరుగుచున్నది. మిగిలినది ఓపెన్ టిప్పర్ల ద్వారా తరలించుట జరుగుచున్నది. ఓపెన్ టిప్పర్ల స్థానే, నగరంలోని పూర్తి చెత్తను మూతవేసిన డంపర్ బిన్నుల ద్వారా తరలించుట కు యింకనూ అవసరమైన **240** డంపర్ బిన్నులు కొనుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. ఈ బిన్నులను డంపింగ్ యార్డుకు తరలించుటకు నగరపాలక సంస్థకు యింకనూ **11** నెంబర్ల డంపర్ ప్లేసర్ వాహనములు అవసరమైయున్నవి. ఈ వాహనములు **10** కి.మీ. వరకు, **10-20** కి.మీ.; **20-30** కి.మీ.; **30-40**కి.మీ.; **40-50** కి.మీ. స్లాబులలో రోజుకు **120** ట్రిప్పులలో డంపర్ బిన్నులు తరలించవలసి ఉన్నది. వివిధ డివిజన్ల లోని చెత్తను **11** డంపర్ ప్లేసర్ల ద్వారా, రోజుకు **120** ట్రిప్పులు వేయుటకుగాను దూరం ప్రాతిపదికన, ట్రిప్పు ప్రాతిపదికన **3** సంవత్సరముల కాలమునకు అగు వ్యయమును అంచనాలను రూ.**6,10,50,000/-**ల కు తయారు చేయటమైనది.

కావున వెహికిల్ డిపో ద్వారా **11** నెంబర్ల డంపర్ ప్లేసర్లను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు టెండర్లు పిలుచుటకు, మరియు అందుకు అగు అంచనా వ్యయము రూ.**6,10,50,000/-** (అక్షరాల ఆరు కోట్ల పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) లకు పరిపాలనా ఆమోదము కొరకు ప్రభుత్వానికి సమర్పించుట కు, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ప్రతిపాదించడమైనది. (**ఆర్.సి.వి1-27410/06**).

45/196- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ శానిటరీ డివిజనులలో ప్రతి రోజు సేకరించిన సుమారు 550 మెట్రిక్ టన్నుల చెత్తను డంపింగ్ ప్రదేశమునకు చేర వేయవలసి యున్నది. ఈ మొత్తంలో సుమారు 200 మెట్రిక్ టన్నుల చెత్తను శ్రీరాం ఎనర్జీ సిస్టంకు తరలించుచూ, మిగిలిన సుమారు 350 మెట్రిక్ టన్నుల చెత్తను డంపింగ్ యార్డుకు తరలించుట జరుగుచున్నది. ప్రస్తుతం డిస్నీల్యాండ్ దగ్గర డంపింగ్ యార్డు పూర్తిగా నిండియుండుట వలన నూతనముగా కేతనకొండ వద్ద గల జమీనవీ పోతవరం గ్రామంలో డంపింగ్ యార్డుగా గుర్తించి మరియు అభివృద్ధి చేయవలసి యున్నది. నూతన డంపింగ్ యార్డు నగర పరిధికి సుమారుగా 29 కి.మీ.దూరంలో వుండుట వలన వివిధ వార్డులలో సేకరించిన చెత్తను డైరెక్టుగా నూతన డంపింగ్ యార్డుకు టిప్పర్లు, డంపర్ ప్లేసరులు ద్వారా తరలించుట ఆర్థికంగా లాభదాయకం కాదు. ఇందు మూలముగా హెచ్.బి.కాలనీ వద్ద నూతనముగా ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రతిపాదించుట జరిగినది. నగరములో సేకరించిన చెత్తను ట్రాన్స్‌ఫర్ స్టేషనుకు తీసుకు వచ్చి, అక్కడి నుండి పెద్ద టిప్పర్లలో (18 ఘ.మీ. మరియు 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల) నూతన డంపింగ్ యార్డుకు తరలించుటకు ప్రతిపాదించడమైనది.

నగరపాలక సంస్థలో ట్రాన్స్‌ఫర్ స్టేషను నుండి చెత్తను నూతన డంపింగ్ యార్డుకు చేర వేయుటకు పెద్ద టిప్పర్లు లేనందువలన, పైన తెలిపిన 350 మెట్రిక్ టన్నుల చెత్తను, కనీసము ట్రిప్పుకు 10 మెట్రిక్ టన్నుల చొప్పున చేరవేయుటకు పైన తెలిపిన 20 టన్నుల కెపాసిటి మరియు 18 ఘ.మీ. సామర్థ్యం గల పెద్ద టిప్పర్లు ఒక్కొక్కటి రోజుకు 5 ట్రిప్పులు చొప్పున మొత్తం 35 ట్రిప్పులకు గాను, 7 వాహనములు అవసరమయి వున్నందునను, ఈ వాహనములను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది. ఈ వాహనములకు అద్దె చార్జీలను వాహనము కనీసము 10 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రతి ట్రిప్పులో తిరిగిన దూరము ప్రాతిపదికన అంచనాలు తయారుచేయబడినవి. ఈ అంచనాలును 7 పెద్ద ట్రిప్పర్లు 20 మెట్రిక్ టన్నులు మరియు 18 ఘ.మీ. సామర్థ్యముతో ప్రతి ట్రిప్పు నందు కనీసము 10 మె.ట చెత్తను చేరవేయు ప్రాతిపదికన రోజుకు 35 ట్రిప్పుల చొప్పున 3 సంవత్సరముల కాలమునకు 38,325 ట్రిప్పులకు అగు వ్యయము రూ.5,70,00,000/- గా అంచనాలు

తయారు చేయడమైనది. ఈ అంచనా వ్యయము వాహన ఇంధనము, డ్రైవర్లు, క్లీనర్ల వేతనము మరియు ఇతర వ్యయములను ట్రిప్పరు ఆపరేటర్లు భరించే ప్రాతిపథికన తయారు చేయడమైనది.

కావున వెహికల్ డిపో ద్వారా 7 పెద్ద ట్రిప్పర్లను 3 సంవత్సరములకుగాను, 38,325 ట్రిప్పులు వేయుటకుగాను అద్దె ప్రాతిపథికన తీసుకొనుటకు గాను టెండర్లు పిలుచుటకు మరియు అంచనా వ్యయము రూ.5,70,00,000/- (అక్షరాల అయిదు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు మాత్రమే) లకు పరిపాలనా అనుమతి కొరకు, ప్రభుత్వమునకు సమర్పించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిలు వారికి ప్రతిపాదించడమైనది. (Rc.V1-38203 /06)

**46/197-** ది.**20-06-2006** తేది గల తమ లేఖలో విజయవాడలో వున్న 'ది వరల్డ్ రెన్యువల్ స్పిరుచ్వల్ ట్రస్ట్' వారు సత్యనారాయణపురం తాడంకి వారి వీధిలో గల శ్రీ తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి అప్పర్ ప్రైమరీ స్కూలులో గల షుమారు **1050** చ.గ.ల స్థలములో స్కూలు బిల్డింగ్‌ను ఉచితముగా నిర్మించి గ్రౌండ్ ఫ్లోరును స్కూలు కొరకు, ఆపై అంతస్తులలో వారి ఆఫీసు మరియు రాజయోగ కేంద్రము, ధ్యాన కేంద్రము మరియు వారి సంస్థ యొక్క స్పిరుచ్వల్ కార్యక్రమములకు వినియోగించుటకుగాను మన అనుమతిని కోరియున్నారు.

వారి సంస్థ ద్వారా స్కూలులో కొన్ని క్లాసులను వారు నిర్వహించుటకు మరియు క్రొత్త స్కూల్ బిల్డింగ్‌నకు దాతలు పేరును పెట్టుకొనుటకు అనుమతిని కోరియున్నారు. సదరు పైన పేర్కొనబడిన విషయములలో చట్ట ప్రకారము లీజు అగ్రిమెంట్‌ను వారు కోరియున్నారు.

సదరు సంస్థ వారు సహృదయముతో ఈ సంకల్పము చేసియున్నందున వారి ప్రతిపాదన ద్వారా స్కూలునకు పక్కా బిల్డింగ్ నిర్మాణము జరుగును. కావున వారి ప్రతిపాదనపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె**2-44085/2006**).

**47/198-** జి.ఓ. నెం.**94,** తేది: **1-07-2003** నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులోకి వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ వారు ది.**09-06-2006**న సమావేశమై **2006-07** సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌లకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ వారు ప్రొసీడింగ్స్ నెం. ENC / IW / P&M / EE3 / DEE10 / AEE / 13305 / 2004, తేది: **17-07-2006** నందు **2006-07** సంవత్సరమునకు సంబంధించిన రేట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు విడుదల చేసినారు.

**2006-07** సంవత్సరము కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ నందు అమలు పరచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది. (ఆర్.సి.ఇ**6-25295/02**).

**48/199-** గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ. నెం.**118,** ది.**09-05-2006** నందు సూచించినట్లు పెన్షనర్లకు కరువు భత్యం ప్రస్తుతము ఉన్న **7.536%** నుండి **11.304%** కు పెంచుతూ, ది.**01-07-2005** నుండి **30-04-2006** వరకు అరియర్సు మే నెల **2006** పెన్షనుతోపాటు మరియు గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.**144,** ది.**07-06-2006** నందు సూచించినట్లు పెన్షనర్లకు కరువు భత్యం ప్రస్తుతపు రేటు **11.304%** నుండి **14.130%** కు పెంచుతూ ది.**01-01-2006** నుండి **31-05-2006** వరకు అరియర్సు జూన్ నెల **2006** పెన్షన్‌తోపాటు చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు ఉత్తర్వులు నెం.**118,** ది.**09-05-2006** మరియు **144,** ది.**07-06-2006**ను విజయవాడ నగరపాలక సంస్థలో పెన్షను పొందుచున్న పెన్షనర్లకు వర్తింప చేయుటకు గాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ఆమోదమునకు పంపడమైనది. (ఆర్.సి.సి**11-16603/2006**).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.31-07-2006 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సంతాప తీర్మానము :-

మాజీ కార్పొరేటర్ అయిన శ్రీ చింతాడ కృష్ణమూర్తి గారు ది.24-07-2006న అనారోగ్యముతో మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్ర్బాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసినారు.

1/152 - ధృవపరచడమైనది.

:: 2 ::

2/153 - ప్రశ్నలు - జవాబులు

3/154 - ఆఫీసు వారు పేర్కొనిన స్లమ్ ఏరియాలలో BSUP, JNNURM ప్రాజెక్టు నిధుల ద్వారా అభివృద్ధి పరచుటకు ఆమోదిస్తూ నోటిఫైడ్ అయిన 136 మురికివాడలలో ప్రస్తుతము ఆఫీసు వారు సూచించిన స్లమ్ ఏరియాల పట్టికలో లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని BSUP ద్వారా అభివృద్ధిపరచుటకు, గౌరవ కార్పొరేటర్లు సూచించిన ప్రాంతాలను పరిశీలించి కమిషనర్ గారు తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా నిర్ణయిస్తూ ఆమోదించడమైనది.

4/155 - ఇందిరమ్మ పథకము విజయవాడ నగరమునకు కూడా వర్తింప చేయవలసినదిగాను, 10,000 మందికి వృద్ధాప్య పెన్షన్‌లు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుచూ తీర్మానించడమైనది.

5/156 - ఆమోదిస్తూ రికార్డు చేయడమైనది.

6/157 - పాత పద్ధతినే అనగా ఇప్పుడున్న విధానాన్నే కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

పై తీర్మానము నందు శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు కార్పొరేటర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు కార్పొరేటర్ మరియు శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు కార్పొరేటరు గార్లు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u>: ''ప్రతిపాదన ఆమోదించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా అనుకూలముగా 22 మంది సభ్యులు ప్రతికూలముగా 19 మంది ఓటుచేసినారు.

కావున పై సవరణ తీర్మానము ఆమోదించినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

7/158 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

8/159 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

9/160 - కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

10/161 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

11/162 - కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

12/163 - కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

13/164 - కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

14/165 - ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

15/166 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

16/167 – గౌరవ కార్పొరేటర్లు సూచించిన ప్రాంతాలను పరిశీలించి కమీషనర్ గార్ని తదుపరి సమావేశము నందుంచవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

17/168 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

18/169 – నగర పరిదిలో వున్న బుడమేరు కట్ట బలోపేతం చేయుటకు తక్షణమే రిపేర్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.



19/170 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
20/171 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

21/172 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

22/173 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

23/174 – కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

24/175 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

25/176 – ''లోగో'' ఎంపిక ఆర్థికపరమైన అంశము కాదు. గౌరవ కార్పొరేటర్ గారు సూచించిన అంశములు ఆర్థికపరమైనవి. కావున నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితులను దృష్టినందుంచుకొని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడిన కార్పొరేటర్లతో కౌన్సిల్ సమావేశములలో చర్చించి తగు చర్యలు తీసుకోవలసిన ప్రతిపాదిత అంశములు, కావున సదరు ప్రతిపాదన తిరస్కరించడమైనది.

26/177 – కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

27/178 – మంచినీటి కుళాయిల అగ్రిమెంటుకు సంబంధించిన వాటిలో 1వ అంశమును తొలగించుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

28/179 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
29/180 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
30/181 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
31/182 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

32/183 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

33/184 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
34/185 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

35/186 – కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

36/187 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

37/188 – కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**38/189 –** గౌరవ కార్పొరేటర్లు సూచించిన ప్రాంతాలను పరిశీలించి కమీషనర్ గార్ని తదుపరి సమావేశము నందుంచవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**39/190 –** కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**40/191 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**41/192 –** కమీషనర్ గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.



**42/193 –** ఆఫీసు వారు పేర్కొనిన స్లమ్ ఏరియాలలో BSUP, JNNURM ప్రాజెక్టు నిధుల ద్వారా అభివృద్ధి పరచుటకు ఆమోదిస్తూ నోటిఫైడ్ అయిన **136** మురికివాడలలో ప్రస్తుతము ఆఫీసు వారు సూచించిన స్లమ్ ఏరియాల పట్టికలో లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని BSUP ద్వారా అభివృద్ధిపరచుటకు, గౌరవ కార్పొరేటర్లు సూచించిన ప్రాంతాలను పరిశీలించి కమషనర్ గారు తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా నిర్ణయిస్తూ ఆమోదించడమైనది.

**43/194 –** నగరము నందు వున్న యు.జి.డి. ప్రతి క్లోజెట్‌కు నెలకు రూ.**15**/-లు వసూలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**1)** పై ప్రతిపాదిత తీర్మానము నందు శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు కార్పొరేటర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు కార్పొరేటర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u>: ''పాత స్కీములోని గృహములకు రూ.**10**/-లు, న్యూ స్కీములోని గృహముల కు రూ.**15**/-లు ప్రతి క్లోజెట్‌కు వసూలు చేయాలని ప్రతిపాదించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా అనుకూలముగా **5** గురు సభ్యులు మాత్రమే ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**2)** పై ప్రతిపాదిత తీర్మానము నందు శ్రీ సిహెచ్.బాబూరావు , **55**వ వార్డు కార్పొరేటర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు కార్పొరేటర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u>: ''నగరములోని భూగర్భ డ్రైనేజి కనెక్షన్లకు ఒక్కొక్క క్లోజెట్‌కు నెలకు రూ.**10**/-లు ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా అనుకూలముగా **12** మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు.

కావున పై రెండు సవరణ తీర్మానములు వీగిపోయినవని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**44/195 –** వాయిదా వేయడమైనది.

**45/196 –** వాయిదా వేయడమైనది.

**46/197 –** ఆఫీసు వారి సూచన తిరస్కరించడమైనది.

**47/198 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**48/199 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారు రాత్రి గం.**8.45**ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.